
ఆ వూరికీవూరెంతో యీ వూరికావూరూ అంతే దూరం అన్నది సడలింపులేని సత్యమేమీ కాదు ఒక్కొక్కప్పుడు మహా విచిత్రంగా — ఈ వూరికావూరు అతి దూరమూ ఆ వూరికి ఈ వూరు అతి దగ్గరా కావచ్చు

* * *

అదొక అరణ్య ప్రాంతం. ప్రభుత్వం అక్కడొక ప్రాజెక్టు నిర్మించాలని తలపెట్టింది. నిర్మాణం యింకా ప్రారంభించలేదు. కాని సర్వే ఆఫీసుకోసం అక్కడ కొన్ని బిల్డింగులూ క్వార్టర్సూ మూడు నెలలకిందటే పూర్తిచేసి సిద్ధపరిచారు ఆఫీసూ క్వార్టర్సూ నిండి కళకళలాడుతున్నాయి అడవిప్రాంతానికి కొత్త కళతెస్తూ, అయినా మైళ్ళ పరిధిలో అవే కట్టడాలు కనుచూపుమేరంతా కాననమే ఒక పక్క నది. చుట్టూ పర్వతశ్రేణి- నాగరికత అక్కడికి రాకుండా కాపాడుతున్నట్లు కాని జనాభా పెరిగిపోవడంతో ఉత్పత్తి పెంచేందుకు మనిషి ఏ మారుమూల ప్రాంతాన్నీ వదిలిపెట్టడంలేదు మరి. అందుకే ఆ కీకారణ్యంలో ఆ కార్యాలయం అక్కడికి రాకపోకలు కూడా కష్టమే డిపార్టుమెంటు వెహికల్స్ తప్ప ఆ ఏజెన్సీలోకి ఇతర ప్రయాణ సాధనాలు సాధారణంగారావు. అందుచేత అది వేరే ప్రపంచంలాగే ఉంటుంది ఆ ఏరియాలో నివసించే నూరు నూటపాతికమందికీ వాళ్ళలో అత్యధిక భాగం యువకులే. ఇంజనీరింగ్ డిగ్రీలు తీసుకుని ఫ్రెష్‌గా వచ్చినవాళ్ళే అందరూ సిటీలలో చదివి వచ్చారేమో వాళ్ళకి ఈ ప్రాంతం నరకంలా అనిపిస్తూంటుంది ఈ నిర్జన నిశ్శబ్ద ప్రాంతం వాళ్ళకి విసుగు గొల్పి వణకుతూంటుంది 'ఎప్పుడో ఓసారి పిక్నిక్ వేసుకుందుకైతే ఫరవాలేదుగాని, యిక్కడే బతకడమంటే దీనికిమించిన శిక్ష మరొకటుండదు' అనుకుంటూంటారు వారిలో వారు ఏమిటో ప్రకృతి... సౌందర్యం... గాడిదగుడ్డు అంటారు. కానీ సిటీ లైఫ్‌లో వుండే సుఖమూ మజా యీ అడివిలో ఎక్కడ వస్తాయి?' విసుక్కుంటారుకొందరు. ఈ ప్రాజక్ట్ ఆఫీసు తాలూకు హెడ్ ఆఫీసు విశాఖపట్నంలో ఉంది దానితో వీళ్ళకి పనులు వుంటుంటాయి ప్రభుత్వంఖర్చుమీద అక్కడికి వెళ్ళి నాలుగురోజులు నగరంలో గడిపి వస్తూంటారు యువకులు అవకాశం వచ్చినప్పుడల్లా విశాఖపట్నం రెండువందల మైళ్ళు యినకు లందరూ ఏ నెపం దొరుకుతుందా వైజాగ్ వెళ్ళడానికని ఎదురుచూస్తూంటారు.

ఆవేళ ఆఫీసరు రఘుని పిలిచాడు తన రూములోకి




"ఈ ఎస్టిమేట్స్ తీసుకుని హెడ్డాఫీసుకి వెళ్ళి శాంక్షన్‌కి రెండురోజులకంటే పట్టదు మరో రోజుండి వచ్చెయ్" అన్నాడు

విశాఖపట్నంలో ఒక్కరోజా? ఏం సరిపోతుంది? మిత్రులందరూ అక్కడే ఉన్నారు. రఘు బుర్ర చురుకుగా పనిచేసింది. కొందరు ఆఫీసర్లకి తిరుపతి వీక్‌నెస్ ఉంటుందిట వేంకటేశ్వరస్వామి దర్శనానికంటే సెలవు కాదనలేరుట ఈయనకి అమ్మ వీక్‌నెస్ అని విన్నాడు తను చిన్నబాణంవేసి చూద్దాం

"మా అమ్మనిచూసి చాలాకాలం ఐపోయిందిసర్ విశాఖపట్నంనుంచి మరో పాతిక మైళ్ళు మావూరు. ఈ మధ్య మా అమ్మ అస్తమానూ కలలోకి వస్తూంది. ఆవిడ ఆరోగ్యం ఎలాఉందో. ఏమిటో? ఒక్కసారి చూసిరావాలనుంది సర్, మూడురోజులు లీవిప్పించండి చూసివస్తాను" దీనంగా చెప్పాడు రఘు

"పరిస్థితి నీకు తెలుసు ఈ సమయంలో మూడురోజుల శలవంటే" నసిగాడు ఆఫీసర్

"ఒక్కసారి మా వూరువెళ్ళి అమ్మని చూడాలిసర్ పేరుకి పాతిక మైళ్ళే, కాని ప్రయాణం ఓ పూటంతా తినేస్తుంది. ఓ రోజయినా ఆవిడ కళ్ళముందు తిరగకపోతే...."

రఘు కంఠం గద్గదికమైపోయింది. దానితో ఆఫీసరు కరిగిపోయినట్లున్నారు" సరే లీవు పొడిగించకు ఇక్కడ ఎంత అవసరమో నీకు తెలుసుగా," హెచ్చరిస్తున్నట్లన్నాడు

"అలాగేసర్" ఆనందంగా బయటకు వచ్చాడు రఘు అతడికి హుషారుగా ఉంది తను విశాఖపట్నం వెళ్ళబోతున్నాడు ఐదారు రోజులపాటీ అరణ్యవాసంనుంచి విముక్తి లభిస్తుంది. స్వర్గంలాంటి వాల్తేరులో సుఖంగా గడుపుతాడు. క్వార్టర్స్‌కివెళ్ళి శ్రీమతికి చెప్పవలసిన జాగ్రత్తలుచెప్పి సాయంత్రం డిపార్టుమెంట్ జీప్ వెళ్తూంటే తనూ బయలుదేరాడు

హెడ్డాఫీసులో పనిఉన్న రెండు రోజులూ రఘుకి తీరుబడికాలేదు మిత్రులని కలుసుకుందుకు రెండోరోజు రాత్రి రఘు ఫోన్ చేయడమేమిటి. మిత్రులు నలుగురూవొచ్చి అతన్ని, రూములో వాలడమేమిటి, కబుర్లు, పేకాటలు మందుపార్టీలు, సినిమాలు, షికార్లు ఒకటేమిటి? మూడురోజులూ మూడు నిముషాలుగా గడిచిపోయాయి తెల్లవారితే రఘు వెళ్ళిపోవాలి. మిత్రులు వీడ్కోలు చెప్పేస్తున్నారు ముందుగానే అందరూ వెళ్ళిపోయారు రూములో రఘుమాత్రమే మిగిలాడు అతనికి హఠాత్తుగా అమ్మ జ్ఞాపకం వచ్చింది ప్చ్.... పాతికమైళ్ళన్న పేరేకాని ఆ ప్రయాణం మహా విసుగు బస్సు నడక, కాలిన ప్రపంచంలో ఉన్న ప్రయాణ సాధనాలన్నీ ఉపయోగిస్తే తప్ప ఆ ఊరు చేరలేం వేస్టాఫ్ టైమ్ అండ్ ఎనర్జీ అసలె శలవులేదు

రఘు ఆఫీసులో అడుగు పెట్టాడోలేదో- ఫ్రెండ్సందరూ అతన్ని చుట్టుముట్టారు

"కొత్త సినిమాలేమేం చూశారు వైజాగులో?"

"కొత్తబార్లు వెలిశాయా?"

"డాల్ఫిన్స్ హోటలుకి వెళ్ళావా?"

వెట్ పార్టీ తాలూకు మత్తు యింకా అతన్ని వదలలేదు. నిద్రపోయాడు- తెలవారుజామునే లేవాలనుకుంటూ, మళ్ళీ రేపటినుంచి అరణ్యవాసమే; సినిమాలుండవు, షికార్లుండవు, బారులుండవు, కారులుండవు, షాపులుండవు, రోడ్లువుండవు, అయినా తప్పదు తలవంచుకున్న బ్రతుకు

"ఇంగ్లీషు పుస్తకాలు కొత్తవేమయినా తెచ్చావా!"

"స్మగుల్డ్ గూడ్స్ ఏమయినా కొన్నావా?"

"అదృష్టవంతులు ఈ ట్రిప్ జ్ఞాపకాలతో కొన్నాళ్ళు లాగించెయ్యవచ్చునీ అడవిలో"


ఇ, ఇ. రావడంతో రఘుని వదిలి వాళ్ళందరూ సీట్లకు వెళ్ళిపోయారు

లంచ్ టైమయింది క్యారియర్ కి వెళ్ళిన ప్యూన్ భోజనంపట్టుకురాకుండా యింటినుంచి ఉత్తరం పట్టుకువచ్చాడు. "ఇవ్వాళ్టికి యింటికి వచ్చెయ్యండి భోజనానికి మీకో సర్ప్రయిజుంది."

రఘు యింటికివెళ్ళాడు ఏమిటీ అనుకుంటూ ఇంట్లో అడుగుపెట్టానోలేదో—

"రఘూ! నాయనా. అంటూ ఎదురు వచ్చిందమ్మ!

"అమ్మా!" ఆశ్చర్యంపట్టలేకపోయాడు రఘు "నువ్వు వచ్చావా! నా కోసం యింత దూరం"




"ఏమంత దూరమని? నిన్నరాత్రి బయలుదేరాను చింతపల్లి దగ్గర మాత్రం ఓ గంటో రెండు గంటలో నిలబడ్డాననుకో లారీలు దొరక్క, ఇక్కడికి బస్సులుగావటగా''

"అంతశ్రమపడి ఎందుకువచ్చావు వంటరిగా? నేనువచ్చి'' అతనికి కంఠం పెగలలేదు. సిగ్గుపడుతున్నట్లు తప్పుచేసినట్లు భావన

"ఆరోగ్యంబాగులేదు ఆ పైన వారం రోజులనుంచీ-ప్రతిరాత్రీ కలలో నువ్వే! నిన్ను చూడాలని మనసు ఒకటే కొట్టుకుపోయింది. ఇంక క్షణం ఉండలేక-బయలుదేరేశాను. ప్రయాణం కష్టమన్నావు కానీ నాకేమీ తెలియలేదు త్వరగారా వడ్డించేస్తాను. ఎప్పుడు తిన్నావో ఏమిటో'' ఆప్యాయంగా అన్నానికి పిలుస్తూంటే అమ్మముఖం చూడడానికి పరమ పాపాత్ముడిలా ఫీలయ్యాడు రఘు, ఆమె ఆరోగ్యం చాలా చెడినట్లుంది ఇంత నీరసం లోనూ తనకోసం చికాకయిన ప్రయాణంచేసి వచ్చింది. తను-విశాఖపట్నంవరకూ వెళ్ళికూడా మరో పాతికమైళ్ళు వెళ్ళలేకపోయాడు అమ్మ కోసం.

అతను అన్నంతినలేకపోతున్నాడు. అమ్మా నన్ను క్షమించు అనాలని ఉందతనికి. కాని అనలేక పోతున్నాడు. అతనికి తెలియని విషయం ఏమిటంటే-

అమ్మ ఆకాశంకంటె ఉన్నతమయినదీ. విశాలమయినదీ. తన కొడుకుచేసిన ఏ నేరాన్నయినా ఆమె అతిసులభంగా క్షమించగలదు. అందుకే ఆమె మాతృదేవోభవ. ఆమె మనసుకీ ఆమెకీ దూరమనేదే లేదు కొడుకు విషయంలో!